Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్


జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 150 | Sunday : 25.05.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :150 | ఆదివారం : 25.05.2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్ : 9440815774



# ఇక సీఎంవో ప్రక్షాళన

కూటమి ప్రభుత్వం ఏర్పాటై మరికొద్ది రోజుల్లో ఏడాది కావొస్తుంది

ఏడాది పాలనలో ప్రభుత్వ పనితీరుపై భిన్నమైన అభిప్రాయాలు ఉన్నాయి.

పాలనా వ్యవహారాలకు కేంద్ర స్థానమైన సీఎంఓలో కూడా త్వరలో బదిలీలు జరుగుతాయని జోరుగా ప్రచారం

ప్రస్తుతం ఏపీ సీఎం పేషీలో ఇద్దరు అధికారుల హవా నడుస్తోంది.



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, బఅమరావతి**

ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై మరికొద్ది రోజుల్లో ఏడాది కావొస్తుంది. ఏడాది పాలనలో ప్రభుత్వ పనితీరుపై భిన్నమైన అభిప్రాయాలు ఉన్నాయి. ఈ క్రమంలో కొందరు ఐఏఎస్ అధికారుల తీరుపై విమర్శలు, ఆరోపణలు కూడా వచ్చాయి. పాలనా వ్యవహారాలకు కేంద్ర స్థానమైన సీఎంఓలో కూడా త్వరలో బదిలీలు జరుగుతాయని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటై జూన్ 4తో ఏడాది పూర్తవుతుంది. ఈ క్రమంలో ఆలిండియా సర్వీస్ అధికారుల పనితీరుపై శాఖల వారీగా ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి ఆశించిన స్థాయిలో సీఎంఓలో కొందరు పనితీరు లేదనే వాదనలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో శాఖల వారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలతో పాటు సీఎంఓ ప్రక్షాళన కూడా జరుగుతుందని జోరుగా ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం సీఎంఓలో ఉన్న ఒకరిద్దరు అధికారులకు తప్ప మిగిలిన వారికి స్థాన చలనం తప్పదని సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఏపీ సీఎం పేషీలో ఇద్దరు అధికారుల హవా నడుస్తోంది. వారిలో ఒకరు వైసీపీ ప్రభుత్వ హయంలో ఢిల్లీలో పనిచేశారు. మరొకరు వైసీపీ బాధిత అధికారిగా ప్రచారం పొందారు. ఈ క్రమంలో ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న మంత్రితో కలిసి చదువుకున్న ఐఏఎస్ అధికారితో పాటు, మరో ముఖ్యమైన అధికారి తమ స్థానాలను పదిలం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. సీఎంలో ఉన్న అధికారుల్లో ఒకరు గతంలో ఢిల్లీలో పనిచేశారు. ఢిల్లీ అధికార వర్గాల్లో విస్తృత పరిచయాలు ఉన్నాయి. ఆ కోటాలోనే ఆయనకు సీఎంఓలో ప్రాధాన్యత దక్కింది. అయితే ఏడాది కాలంలో రాష్ట్రానికి ఆయన ద్వారా కలిగిన ప్రయోజనం ఏమిటనే చర్చ కూడా ప్రభుత్వ వర్గాల్లో ఉంది. మరో ముఖ్యమైన - మిగతా 3లో





## చల్లని కబురు..

- కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు
- ఈ మేరకు వాతావరణ శాఖ ఓ ప్రకటన
- నైరుతి రుతుపవనాలు రాకతో ఇప్పటికే కేరళలోని పలు ప్రాంతాల్లో వర్షం
- కేరళ రాజధాని తిరువనంతపురంలో గాలి వాన బీభత్సం

## 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో

# ప్రణాళికలు

- నీతి ఆయోగ్ భేటీలో చంద్రబాబు
- చంద్రబాబు ప్రజంటేషన్‌కు సమావేశంలో పెద్ద ఎత్తున ప్రశంసలు
- ఎన్డీఏ ప్రభుత్వంలో ఇప్పటి వరకు సాధించిన ప్రగతిని వివరించారు
- దేశ, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే అంశాలను తన ప్రజంటేషన్‌లో ప్రస్తావించారు.
- విశాఖకు గ్లోబల్ హంగులు అద్దేలా నాలుగు జోన్ల ఏర్పాటుకు ప్రణాళికలు
- విశాఖ మోడల్‌ను అమరావతి, తిరుపతి, కర్నూలుకు విస్తరించేలా కేంద్రం సహకరించాలి



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఢిల్లీ:**

నీతి ఆయోగ్ సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు వికసిత్ భారత్–2047, స్వర్ణాంధ్రపై నివేదిక ఇచ్చారు. పహల్గాం ఉగ్ర దాడిని ఖండిస్తూ.. ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసిస్తూ చంద్రబాబు తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఇప్పటి వరకు సాధించిన ప్రగతిని వివరించారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే అంశాలను తన ప్రజంటేషన్‌లో ప్రస్తావించారు. చంద్రబాబు ప్రజంటేషన్‌లోని వివిధ అంశాలు వికసిత్ భారత్‌కు ఉపయోగపడేలా ఉన్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా ఏపీ ప్రతిపాదనలను పరిశీలించాలని సూచించారు. - మిగతా 3లో




## బీఆర్ఎస్ మూడు ముక్కలు కాబోతుంది

- కవిత ఇచ్చిన ఝలక్‌తో కేటీఆర్‌కు మతి భ్రమించింది
- బీఆర్ఎస్ తప్పిదాలన్ని ప్రజలకు అర్థమవుతున్నాయి
- కాళేశ్వరం అవినీతిలో కేసీఆర్‌కు నోటీసులతో.. కేటీఆర్ భయపడుతున్నాడు.

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఢిల్లీ**

బీఆర్ఎస్ మూడు ముక్కలు కాబోతుందంటూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కవిత ఇచ్చిన ఝలక్‌తో కేటీఆర్‌కు మతి భ్రమించిందన్నారు. ఇంట్లో కంపటి తట్టుకోలేక కేటీఆర్ సతమతమవుతున్నారంటూ చెప్పుకొచ్చారు. కవిత ఎపిసోడ్ - మిగతా 3లో



## విండోషేడ్స్ మూసి ఉంచాలి

- వాణిజ్య విమానాలకు డీజీసీఏ కీలక సూచన
- మరీ ముఖ్యంగా పాక్‌తో సరిహద్దు ఉన్న పశ్చిమ భారత స్థావరాల వద్ద ఈ సూచన తప్పక పాటించాలి
- విమానం టేకాఫ్ అయిన తర్వాత 10వేల అడుగుల ఎత్తుకు వెళ్లేవరకు, ల్యాండింగ్ సమయంలో ఈ ఎత్తుకు దిగిన తర్వాత ఆ నిబంధన వర్తిస్తుంది.

## శరవేగంగా కోవిడ్ వ్యాప్తి.. ఆసుపత్రుల్లో హైఅలర్ట్

- జేఎన్.1 వేరియంట్ నుంచి పుట్టుకొచ్చిన మరో కొత్త వేరియెంట్లు ఎల్ఎఫ్.7, ఎన్బీ.1.8.1
- ఏడాదిన్నర తర్వాత పలు రాష్ట్రాల్లో కోవిడ్–19 కేసులు నమోదు
- తెలుగు రాష్ట్రాలు సహా పలు రాష్ట్రాల్లో వైరస్ లక్షణాలతో ఆస్పత్రుల్లో బాధితులు చేరుతున్నప్పటికీ.. అధికారికంగా మాత్రం ప్రకటించడం లేదు.



## అంతర్గత విషయాలు..
## అంతర్గతంగా మాట్లాడితేనే మంచిది

- పార్టీ అధినేతకు లేఖ రాయడం తప్పేమీ కాదు
- తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉంది
- పార్టీ అధినేతకు సూచనలు చేయాలంటే లేఖలు రాయొచ్చు
- సమయం వచ్చినప్పుడు కోవర్టులు వారంతట వారే బయటపడతారు
- పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# మానసిక ధృడత్వానికి యోగా కీలకం

## మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మాస్టర్ ట్రైనర్ బి పవిత్ర ఎం.ఎస్.సి యోగ





**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 24:**
మనిషి జీవితంలో యోగ ఎంతో కీలకమని మానసిక ధృఢత్వానికి దోహదం చేస్తుందని కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కుప్పం పురపాలక సంఘం ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్ ద్వారా యోగ పై సచివాలయ సిబ్బందికి, పురపాలక సంఘ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన నిత్య జీవితంలో యోగాను ఆచరించి మనసును, ఆరోగ్యాన్ని ధృఢంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. యోగ అభ్యసనం ద్వారా మాస్టర్ ట్రైనర్ల ద్వారా నేర్చుకున్న యోగాను నిరంతర జీవితంలో కొనసాగించి ఆరోగ్యవం తమైన జీవితం గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురపాలక సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన సభ్యత్వం తీసుకున్న వారికి 5లక్షల బీమా:

## జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తడ శ్రీనివాసులు



**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 24:**
తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి తడ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం. వరదయ్యపాలెం మండలం నందు శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేనపార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సత్యవే నియోజవర్గంలో సభ్యత్వ నమోదు చేపట్టి నట్లు తెలి పారు జనసేన పార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు మరియు పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు వాళ్ళ కుటుంబ సభ్యులకు భరోసా ఇస్తుంది క్రియా శీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం ఎంతగానో దోహద పడుతుందన్నారు.ఈ అవకాశాన్ని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, వీర మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకుంటే సభ్యులకు మేలు జరుగుతుందన్నారు. ఏపార్టీలో లేని విధంగా రూ.5 లక్షల బీమా,50వేల మెడికల్ ఇన్సూరెన్స్ పార్టీ అధిష్టానం అంది స్తుందన్నారు. కావున జనసేన కార్యకర్తలు సభ్యత్వ చేసుకుంటూ అందరి దగ్గర చేపిస్తూ పార్టీని బలోపేతం చేసేదిగా అందరూ కలిసి ముందుకు అడుగులు వేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి విజయ్ కుమార్, వెల్లూరు చిరంజీవి, శ్రీధర్, రెడ్డి శేఖర్, దొడ్డి శేఖర్, శిరీష, జనార్ధన్, లోహిత్, శ్రీను, దమ్ము, సాయి, హరి, హేమభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బిసి సంక్షేమ సంఘ

# జీడి నెల్లూరు అధ్యక్షుడిగా సుధాకర్ ఆచారి..



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 24:**
జాతీయ బీసీ సంక్షేమ సంఘం గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ అధ్యక్షుడిగా సుధాకర్ ఆచారి ఎన్నికయ్యారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వనమల శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు సుధాకర్ ఆచారి మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన జాతీయ బీసీ సంక్షేమసంఘం అధ్యక్షులు వనమల శ్రీనివాసరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే సుధాకర్ ఆచారి మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే బీసీలు అందరూ ఐకమత్యంగా ఉండాలని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు సుధాకర్ ఆచారి తెలిపారు.

## 18 ఏళ్ల తర్వాత ఎమ్మెల్యే చొరవతో

# త్రాగు నీటి సమస్య పరిష్కారం



### స్థానికులు, పిల్లల తల్లిదండ్రుల హర్షం

**వెదురుకుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 24:**
వెదురుకుప్పం మండల కేంద్రంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహమునకు గత 18 సంవత్సరాలుగా నీటిసమస్య ఎదుర్కొంటున్న సందర్భంలో ఎమ్మెల్యే దృష్టికి స్థానిక టిడిపి నేత మోహన్ మురళి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ థామస్ శనివారం బోర్ వేయించే చర్యలు చేపట్టారు. సదర బోరు నందు నీరు పుష్కలంగా రావడంతో పిల్లల తల్లిదండ్రులు, స్థానికులు హర్షం వ్యక్తపరిచారు. గతంలో వసతి గృహానికి త్రాగునీటి వసతి లేకపోవడం వల్ల పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.వసతి గృహానికి పంచాయతీ నీరు మాత్రమే అందుబాటులో ఉంటున్నది. పంచాయతీ నీరు అందుబాటులో లేని సమయాల్లో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు సదరు విషయమై గతంలో పలు పర్యాయములు అప్పటి వైసిపి నేతల దృష్టికి తీసుకువెళ్లిన వాళ్లు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం గమనించదగ్గ అంశం. ఎమ్మెల్యే త్వరగా చర్యలు చేపట్టడం పట్ల హర్షిస్తూ ధన్యవాదాలు తెలియజేశారు.

# కుప్పం చేరుకున్న మంత్రి నారా లోకేష్..

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 24:**



కుప్పం చేరుకున్న మంత్రి నారా లోకేష్. కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలంలోని శివపురం వద్ద ఉన్న నూతన ఇంటివద్ద మంత్రి లోకేష్‌కు ఘన స్వాతం పలికిన టిడిపి నేతలు జై లోకేష్ జై జై లోకేష్ అంటూనినాదాలు చేసిన టీడీపీ నేతలు టీడీపీనేతలకు అభివాదం చేసిన, మంత్రి లోకేష్ కారు నుండి దిగి టీడీపీ నేతలను ఆప్యాయంగా పలకరించిన నారా లోకేష్.. అనంతరం నూతన ఇంటికి వెళ్లిన మంత్రి లోకేష్..

# హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోని అధికారులు

# ఆవేదన వ్యక్తం చేసిన మహిళ

**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 24:**
రాష్ట్ర అత్యున్నత న్యాయ స్థానం( హైకోర్టు) ఆదేశాలిచ్చినా మండల అధికారులు కనికరించలేదని ఇంటి స్థలం వివాదములో ఓ మహిళ మీడియా ముందు కన్నీరు పెట్టుకున్న పరిస్థితి పలమనేర్ పట్టణంలో శనివారం వెలుగు చూసింది. ఆమె తెలిపిన వివరాలు మేరకు పలమనేరు పట్టణములో బసవన్న గుడి సమీపములో సర్వే నెంబర్ 568/2 లో తూర్పు పడమర 16 అడుగులు, ఉత్తర దక్షిణం 103 అడుగులు ఇంటి స్థలాన్ని తన ఇద్దరు అన్నలు అహ్మద్ భాష, మహమ్మద్ భాషలు కలిసి ఆడబిడ్డ కోసమని 2015లో రిజిస్టర్ ఆఫీసులో దాన దస్తావేజుగా రిజిస్టర్ చేసి ఇచ్చారని వివరించారు. తమకు ఉన్న ఆర్థిక ఇబ్బందుల వలన ఆ స్థలములో ఇల్లు నిర్మించలేక ఉండిపోయామని తెలిపారు.2016లో స్థలము నందు ఇల్లు నిర్మించుకోవడానికి మదనపల్లి సప్తగిరి గ్రామీణ బ్యాంకు నందు 11 లక్షల రూపాయలు అప్పు తీసుకున్నామన్నారు. ఇల్లు కట్టడానికి ఆ స్థలంలోకి వెళ్ళగా ఇద్దరు వైసీపీ నాయకులు అడ్డుపడుతూ మా తాతలు రాసిచ్చారని ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తూ స్థలంలోకి రానివ్వకుండా బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లు తన పేరున అన్ని సక్రమంగా ఉన్నాయని, అందుకు పలమనేర్ న్యాయస్థానం తనకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. అయినా పై తెలిపిన నాయకులు కోర్టు తీర్పును కూడా ధిక్కరించి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని కంటి తడి పెట్టారు. తాను ఒక ఉపాధ్యాయురాలు అయినప్పటికీ పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దుతామే గాని అన్యాయంగా మరొకరికి కీడు చేయమని పేర్కొన్నారు. తన భర్తకు ఆరోగ్యం క్షీణించడంతో ఆ స్థలం దక్కించుకోవాలనే సంకల్పంతో నేను నా కొడుకు కాళ్లు అరిగేలా అధికారుల చుట్టూ తిరుగుతున్న సమస్య పరిష్కరించకుండా చీదరించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రక్షణ కల్పించాల్సిన అధికారులు చేతులు పైకి ఎత్తేశారన్నారు.



విదిలేక రాష్ట్ర హైకోర్టు ద్వారా ఆదేశాలు తీసుకొచ్చినా ఎవరు పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పటి వరకు సదరు స్థలానికి పన్నులు చెల్లిస్తున్నామని, ఇల్లు నిర్మాణం కోసం టౌన్ ప్లాన్ అప్రూవల్ కూడా మంజూరు చేశారన్నారు. తమకు ఎటువంటి రాజకీయ బలం, సొంత బలగము లేనివారని గుర్తించిన వైసిపి నాయకులు వారికున్న ధన, రాజకీయ బలముతో, మమ్మల్ని మానసిక క్షోభకు గురి చేస్తున్నారని తెలిపారు. న్యాయస్థానాలు ఆదేశాలు ఉన్నప్పటికీ జిల్లా కలెక్టర్ అయిన కనికరిస్తాడేమోనని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొరపెట్టుకున్నామని అయినా స్పందన కరువైందన్నారు. తమకున్న సమస్యను మీడియా వారైనా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని, లేనిపక్షంలో తహసిల్దార్ కార్యాలయం ముందు పరిష్కారమయ్యే వరకు నిరసన కార్యక్రమం చేపడతామన్నారు.

# ఇన్చార్జి కృపాలక్ష్మికి ఘన స్వాగతం పలికిన యువ నాయకుడు శ్యామ్

## వైఎస్ఆర్సిపి యువ నాయకుడు శ్యామ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా.... వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కృపా లక్ష్మి



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 24:**
ఎస్ఆర్ పురంమండలం 49 కొత్తపల్లి మిట్ట గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి యువ నాయకుడు శ్యామ్ ఆధ్వర్యంలో మండలం నుంచి దాదాపు 50 కారులతో గంగాధర్ నెల్లూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కృపా లక్ష్మి కి రేణిగుంట ఎయిర్పోర్ట్ లో పూలమాలవేసి దుశ్యాలువ తో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గంగాధర్ నెల్లూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కృపా లక్ష్మి మీడియాతో మాట్లాడుతూ... నాకు ఘన స్వాగతం పలకడానికి కృషిచేసిన యువ నాయకుడు శ్యామ్ ను అభినందించారు. రాష్ట్ర రాజకీయాల్లోకి యువ రక్తానికి పెద్దపీట వేస్తున్నామని.... నేటి యువత రేపటి వైఎస్ఆర్సిపి భవిష్యత్తు నాయకులని అన్నారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్నటువంటి అరాచకం దౌర్జన్యం అన్యాయాలని ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి తీసుకు వెళ్లి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి.... వారు చేసే మోసాలని ప్రజలకు వివరించాలన్నారు. వైఎస్ఆర్సి నాయకులు కార్యకర్తలు లక్ష్యంగా ఈ కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఎవరు ఆధర్యం పడకండి మీకందరికీ వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. యువ నాయకుడు శ్యామ్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రతి ఒక్క వైఎస్ఆర్సిపి అభిమానులు, యువకులు అందరూ శ్యామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం రేణిగుంట ఎయిర్పోర్ట్ నుంచి దాదాపు 100 వాహనాలతో భారీ కాన్వాయ్ తో పుత్తూరులోని తమ స్వగృహానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు , యువకులు అభిమానులు కొత్తపల్లి శ్యామ్ టీం పాల్గొన్నారు.

# మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## మాజీ శాసనసభ్యురాలు ఉండవల్లి అనిత



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 24**
ఈ నెల 27,28,29 తేదీలలో కడపలో జరగనున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ నియోజకవర్గ అబ్జర్వర్, మాదిగ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎం.ఎల్.ఎ ఉండవల్లి శ్రీదేవి పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా ప్రభుత్వ అరాచకాలు, తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించడమే గాక రెండు ప్రభుత్వాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తెలియజేశారు. పేదల కడుపు నింపే పార్టీ తెలుగుదేశం అయితే పేదల కడుపు కొట్టే పార్టీ వైకాపా అని విమర్శలు గుప్పించారు. కట్టడం తెలుగుదేశం నైజం అయితే కూల్చడం వైకాపా వంతు అన్నారు. ఈ సందర్భంగా జగన్ పాలనపై ఆమె వ్యంగ్రస్త్రాలు సంధించారు. కడపలో జరగనున్న మహానాడు పండుగకు వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కేడర్‌కు ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వి.కోట, బైరెడ్డి పల్లి, పలమనేరు టౌన్, రూరల్, పెద్దపంజాణి, గంగవరం మండలాల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, కిషోర్ గౌడ్, ఆర్బీసీ కుట్టి, నాగరాజు రెడ్డి, ఆనంద్, సోమశేఖర్ గౌడ్ సీనియర్ నాయకులు ఆర్వీ బాలాజీ, రామచంద్ర నాయుడు, ఖాజా పీర్,నాగరాజు, గిరిబాబులతో పాటు పార్టీ ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లు తదితరులున్నారు.

## అమర్నాథ్ రెడ్డిని పరామర్శించిన

# ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 24:**



అన్నమయ్య జిల్లా పీలేరు ఇటీవల అనా రోగ్యానికి గురై విశ్రాంతి తీసుకుంటున్న పీలేరు టిడిపి మండల మాజీ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డిని ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ అధ్యక్షులు పోతంశెట్టి రమేష్ ఉపాధ్యాయులు కొద్దిరోజులుగా అనారోగ్యంతో ఇంటి దగ్గర ఉండడంతో ఎమ్మెల్యే ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జయ చంద్రారెడ్డి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవముగా సత్యమ్మతల్లి గంగ జాతర

## ఆలయ కమిటీ చైర్మన్ పులి సత్యనారాయణ రెడ్డి



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే24:**
అన్నమయ్యజిల్లా పీలేరు వాల్మీకిపురం మండలం గండబోయినపల్లిలో స్వయంభుగా వెలసిన శ్రీసత్యమ్మ తల్లి గంగమ్మ జాతరను 25 26వ తేదీ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పులి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి 25న ఆదివారం రాత్రి7 గంటలకు ప్రత్యేకరధం పై మేళతాళాలు డప్పులు, బాణాసంచా కాల్పులతో గ్రామ పురవీధుల్లో అత్యంత వైభవంగా ఊరే గింపు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాత్రి 12 గంటలకు అభిషేకం దీలు బోనాలు సమర్పించనున్నట్లు తెలిపారు. 26న సోమవారం ఉదయం 10:30 గంటలకు ప్రత్యేక ఆహ్వానితులుగా పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి హాజరు కాను న్నారని తెలిపారు.ఎమ్మెల్యే రాకను పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యులు, చైర్మన్ ఆధ్వర్యం లో ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. ఆయన రాకకు నియోజకవర్గ ప్రజలు గ్రామప్రజలు పెద్దఎత్తున పాల్గొని ఘనస్వాగతం పలకాలని కోరారు. సోమవారం మధ్యాహ్నం విందును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు నియోజకవర్గంలోని ప్రజలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారిని దర్శించుకుని తమ ఆతిథ్యం స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులవ్వాలని కోరారు.


# ఉరేసుకొని యువకుడు ఆత్మహత్యాయత్నం



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 24:**
ఉరేసుకొని ఓ యువకుడు ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన శనివారం చౌడేపల్లి మండలంలో చోటుచేసు కుంది కుటుంబ సభ్యుల కథనం మేరకు పంచాయతీ కేంద్రం ఆమెని గుంటకు చెందిన శేఖర్ (26)డ్రైవింగ్ పనిచేసుకుంటూ జీవిస్తున్నాడు ఈ క్రమంలో శనివారం కుటుంబంలో ఏర్పడ్డ కలహాల మూలంగా ఇంట్లో కెళ్ళి ఉరివేసుకున్నాడు గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ప్రభు త్వాసుపత్రికి తరలించగా ఇక్కడ అతని ఆరోగ్య పరిస్థితి విష మించడంతో మెరు గైన వైద్యం కోసం మదనపల్లికి అటు నుంచి తిరుపతి రియాకితరలించారు.

## మురుగునీరు ఇళ్లల్లోకి వస్తున్నాయి

# పారిశుధ్య చర్యలు చేపట్టండి మహాప్రభు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 24:**
వీధి కాలవలు లేక ఇలలోకి మురుగునీరు వస్తున్నాయి, పారిశుధ్య చర్యలు చేపట్టింది మహాప్రభువు అంటూ కాలనీవాసులు అధికారులను కోరుకుంటున్నారు. మండల కేంద్రమైన చౌడేపల్లి పాత పోలీస్ స్టేషన్ వెనుకనున్న నిర్వాసితులు ఇళ్లల్లోకి మురుగునీరు ప్రవేశిస్తున్నాయని వారు వాపో తున్నారు. విజయవాణి దగ్గరనుంచి ఇటువైపు వెళ్లే రాజు కాలువ దురాక్రమణకు గురి కావడం, అక్కడక్కడ పూడ్చి వేయడం,వల్లనే ఈ పరిస్థితి దాపురించిందని కాలనీవాసులు తెలుపుతున్నారు. దశాబ్దాల తరబడి మురుగునీటిలోనే కాపురం ఉంటున్నామని, ఈ విషయమై అధికారులకు తెలిపిన పట్టించుకోలేదని మహిళలు అన్నారు. వర్షాకాలం సమీపి స్తున్నందున పారిశుధ్య చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు



Cell: 9440332030 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# ఇక సీఎంవో ప్రక్షాళన

-మొదటిపేజీ తరువాయి

అధికారికి హిందీపై పెద్దగా పట్టు లేకపోవడం మైనస్‌గా మారింది. దీంతో యువ అధికారితో ఆయనకు దోస్తీ కుదిరింది.ప్రస్తుతం ఒకరికొకరు అండగా ఉన్న ఇద్దరు అధికారులకు మొదట్లో పొసిగేది కాదని ఆ తర్వాత పరిస్థితుల ప్రభావంతో ఇద్దరు కలిసి పోయినట్టు తెలుస్తోంది.సీఎంఓలో కీలకంగా వ్యవహరిస్తున్న ఓ అధికారి వ్యవహార శైలిపై అధికార పార్టీ నేతల్లో మొదటి నుంచి తీవ్ర అసంతృప్తి ఉంది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూడా తమ నాయకుడికి ఆయన తీరుపై పలుమార్లు ఫిర్యాదులు చేశారు.ప్రభుత్వంలో కీలక స్థానంలో ఉన్నకీలకమైన మంత్రి తరపున వచ్చే ఆదేశాలను, సూచనలు ఆ అధికారి మొదట్లో ఖాతరు చేసేవారు కాదు. ఈ పరిణామంపై ఆ నాయకుడు అసంతృప్తిగా ఉన్నట్టు తెలియడంతో కొద్ది నెలలుగా ఆయన్ని ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రచారం జరుగుతోందిమరోవైపు సీఎంఓలో కొందరు అధికారులు తమను పట్టించుకోవడం లేదని అధికార పార్టీ ఎమ్మెల్యేలు సైతం ఫిర్యాదులు చేయడంతో ప్రభుత్వం పునరాలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. విషయం తెలియడంతో మంత్రితో సన్నిహితంగా ఉండే అధికారి మధ్యవర్తిత్వంతో యువ నాయకుడికి వివరణ ఇచ్చుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఐఏఎస్ అధికారులకు బాధ్యతలు అప్పగించే విషయంలో అంతిమ నిర్ణయం ముఖ్యమంత్రిదే కావడంతో ఇప్పుడు బదిలీలపై ఉత్కంఠ నెలకొంది.ప్రభుత్వం మారిన వెంటనే వైసీపీ ప్రభుత్వ హయంలో తనను వేధింపులకు గురి చేశారని, పోస్టింగ్ కూడా ఇవ్వకుండా వేధించారని ఓ అధికారి ప్రభుత్వ పెద్దలకు చెప్పుకున్నారు. దీంతో ఆయనకు ముఖ్యమైన స్థానంలో పోస్టింగ్ లభించింది. ఇప్పుడు బదిలీ ప్రచారం జరుగుతుండటంతో మళ్లీ దానిని తెరపైకి తెచ్చినట్టు తెలుస్తోందివైసీపీ ప్రభుత్వంలో బాధిత అధికారిగా ఆయనకు సానుభూతి లభించింది. ప్రస్తుతం అధికారుల బదిలీ, స్థానచలనాలు తప్పవని తెలియడంతో మళ్లీ వైసీపీ బాధితులమనే అస్త్రాన్ని తెరపైకి తెచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. వైసీపీ హయంలో పోస్టింగ్ దక్కక పోవడానికి అనుమతి లేకుండా అనారోగ్య కారణాలతో సెలవుపై వెళ్ళడంతో జగన్ ప్రభుత్వంలో సీఎంఓ ఆయన స్థానంలో మరొకరిని నియమించారని, దానికే ఆయన పొలిటికల్ కలరింగ్ ఇచ్చారని చెబుతున్నారు. ఐఏఎస్‌లకు వృత్తిపరమైన శిక్షణలో భాగంగా సెలవులు మంజూరు చేస్తే దానిని పొడిగించడంతో మరొకరికి ఆ బాధ్యతలు ఇచ్చారని సచివాలయ వర్గాలు గుర్తు చేస్తున్నాయిప్రస్తుతం ఏపీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి నిధులు తీసుకురాగలిగిన అధికారుల అవసరం తీవ్రంగా ఉంది. ఈ క్రమంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అవగాహన ఉన్న వారికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. ఢిల్లీ స్థాయిలో పనులు చక్కబెట్టే అధికారులకు ప్రాధాన్యత ఇస్తున్నారు.ప్రస్తుతం ఆర్థిక శాఖకు సారథ్యం వహిస్తున్న పీయూష్ కుమార్‌కు మరో ఏడాదిన్నరలో ఆయన కేంద్ర ప్రభుత్వ కార్యదర్శిగా పదోన్నతి లభించే అవకాశం ఉంది. ఆయన ఎక్కువ కాలం రాష్ట్ర సర్వీసుల్లో కొనసాగే అవకాశాలు లేవు. నేర్పు ఉన్న అధికారుల కొరత తీవ్రంగా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది.ప్రధానంగా ఢిల్లీలో పనులు జరగాలంటే ఉత్తరాది అధికారులకు పనులు జరిగినంత సులువుగా తెలుగు అధికారుల హవా నడవదని ప్రధానంగా భాష సమస్యను అధిగమించి ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ శాఖల కార్యదర్శుల్ని మెప్పించగలిగిన అధికారుల లోటు ఉందని ఐఏఎస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.ఢిల్లీలో పనులు చక్కబెట్టగలిగి, రాష్ట్రానికి కావాల్సిన నిధుల్ని తెప్పించడంలో ఏపీ క్యాడర్ అధికారులు వెనుకబడుతున్నారనే ప్రచారం కూడా ఉంది. ప్రస్తుతం రాష్ట్రానికి చెందిన అధికారికి, మరో అధికారి సంప్రదింపుల విషయంలో, ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడంలో సాయం చేస్తున్నా అవి పెద్దగా వర్కౌట్ కావడం లేదని తెలుస్తోంది. కీలకమైన పోస్టింగ్‌లో ఉన్న మరో యువ అధికారి పనితీరుపై కూడా సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఏడాది కాలంలో ముఖ్యమైన బాధ్యతల్లో ఉన్నా ఆయన ప్రభావాన్ని చూపలేకపోయారని చెబుతున్నారు.పోస్టింగ్ విషయంలో ప్రభుత్వ అధినేతను ప్రసన్నం చేసుకున్న వారికే ప్రాధాన్యత లభిస్తుండటంతో త్వరలో జరిగే ప్రక్షాళనలో తమ స్థానాలను పదిలం చేసుకోవాలని ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం సీఎంఓలో ఉన్న అధికారుల్లో ఒక్కరిద్దరిని మాత్రమే ఖచ్చితంగా కొనసాగిస్తారని మిగిలిన వారి స్థానాల్లో మార్పు తప్పదని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇటీవల కొందరి పనితీరుపై పత్రికల్లో పతాక స్థాయిలో కథనాలు రావడంతో ఐఏఎస్ బదిలీల్లో ఏమి జరుగనుందనే ఆసక్తి నెలకొంది

# గులాబీలో కోవర్టులు?

**హైదరాబాద్ :** పార్టీలో కోవర్టులు ఉన్నారంటూ కవిత చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని? వాటి వల్లే పార్టీకి నష్టమంటూ కుండబద్ధలు కొట్టారు. తనపై కుట్ర చేశారని.. అందులో భాగంగానే లేఖను లీక్ చేశారని ఆరోపించారు. అయితే కవిత ఎవర్నీ ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారనేది హాట్ టాపిక్ గా మారింది. "ఎల్కతుర్తి సభ తర్వాత రెండు వారాల క్రితం పార్టీ అధినేత కేసీఆర్‌కు లేఖ రాశా. అంతర్గతంగా రాసిన లేఖ ఎలా బయటికి వచ్చిందో అర్థం కావడం లేదు. కేసీఆర్ కుమార్తెనైన నేను రాసిన లేఖ లీక్ అయింది. దీన్ని బట్టి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. నా పరిస్థితే ఇలా ఉంటే మిగిలిన వారి పరిస్థితేంటి? నా లేఖ లీక్ వెనుక ఎవరో ఉండి ఉండొచ్చు"? ఇవి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన తాజా వ్యాఖ్యలు?! లేఖ రాసింది నిజమేనని స్పష్టం చేసిన ఆమె?. పార్టీలో కోవర్టులు ఉన్నారని? కేసీఆర్ చుట్టు దెయ్యాలున్నా యని ఆరోపించారు. అయితే కవిత చేసిన ఈ వ్యాఖ్యలు? పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.అంతర్గతంగా రాసిన లేఖ ఎలా బయటికి వచ్చిందో అర్థం కావటం లేదని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. లేఖ లీక్ వెనక కుట్ర ఉందని అనుమానం వ్యక్తం చేశారు. కవిత చేసిన ఈ ఆరోపణలతో అనేక అంశాలు తెరపైకి వస్తున్నాయి. అసలు కవిత లేఖను నేరుగా కేసీఆర్ కు ఇచ్చారా?? లేక ఎవరితోనైనా పంపారా..? అన్న ప్రశ్న ప్రధానంగా తెరపైకి వస్తోంది. అంతేకాదు రాసిన లేఖ కేసీఆర్ కు చేరినప్పటికీ? బయటికి లీక్ చేసిందెవరు?? చేయాల్సిన అవసరం ఏం వచ్చిందన్న చర్చ జరగుతోంది.పార్టీ అధినేతకు సొంత కుమార్తె కవిత అంతర్గతగా రాసిన లేఖ బయటికి రావటమంటే చిన్న విషయం కాదు. ఇదే అనుమానాన్ని కూడా కవిత కూడా వ్యక్తం చేశారు. తనకే ఇలాంటి పరిస్థితి ఉంటే? మిగిలిన వారి పరిస్థితేంటి అని ప్రశ్నించారు. కుట్రలు కుతంత్రాలు జరుగుతున్నాయని ముందుగానే చెప్పానని?అందులో భాగంగానే ఇదంతా జరిగిందని కూడా వ్యాఖ్యానించారు. లేఖ బహిర్గతం కావడంపై పార్టీలో ఉన్న అందరం ఆలోచించుకోవాల్సిన విషయమంటూ హితవు పలికారు.సొంత పార్టీలోని నేతలే కుట్రలు చేస్తున్నారని కవిత ఆరోపించటం సంచలనంగా మారింది. అంతే కాదు కేసీఆర్ చుట్టు కొన్ని దెయ్యాలున్నాయని అన్నారు. ఈ కామెంట్స్ పార్టీలో ప్రకంపనలు సృషిస్టున్నాయి. అధికారం కోల్పోయిన తర్వాత? కేసీఆర్ ఫామ్ హౌస్ కేంద్రంగానే రాజకీయాలు



చేస్తున్నారు. సందర్భాన్ని బట్టి తెలంగాణ భవన్ లేదా నందినగర్ లోని తన నివాసానికి వస్తున్నారు. పైగా కేసీఆర్ చుట్టూ అతికొద్ది మంది నేతలే ఉంటారు. వీరిలో పార్టీలోని నేతలతో పాటు కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు. వీరిలో ఎవర్నీ ఉద్దేశించి? కవిత వ్యాఖ్యలు చేశారనేది అతిపెద్ద ప్రశ్నగా మారింది.తాజా పరిణామాల నేపథ్యంలో కవితపై నిజంగానే సొంత పార్టీ నేతలు కుట్ర చేశారా?? అన్న చర్చ గట్టిగా జరుగుతోంది. కవిత ఆరోపిస్తున్నట్లు కేసీఆర్ చుట్టు ఉన్న దెయ్యలెవరు..? లేఖను బయటపెట్టిన కోవర్టులెవరు..? కవితను టార్గెట్ చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చిందనే ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. కవిత వ్యాఖ్యల నేపథ్యంలో? గులాబీ బాస్ కేసీఆర్ రియాక్షన్ ఎలా ఉండబోతుందనేది కూడా ఉత్కంఠను రేపుతోంది?! కొంతకాలంగా బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్సీ కవిత తీరు కూడా చర్చనీయాంశంగానే ఉంది. బీసీ అజెండాతో పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకెళ్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ జెండా కాకుండా?. కవిత కేంద్రంగానే ఇదంతా నడుస్తోంది. జిల్లా పర్యటనలు చేస్తూ తమ మార్క్ ను చూపించే ప్రయత్నం చేస్తున్నారు. సామాజిక తెలంగాణ సాధించుకోలేపకపోయామంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్రస్థాయిలో చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే.కొద్దిరోజుల కిందట మీడియాతో మాట్లాడిన కవిత? తనపై కుట్రలు చేస్తున్నారంటూ కూడా మాట్లాడారు. వాళ్లెవరో తనకు తెలుసని? టైమ్ వచ్చినపుడు బయటపెడతానంటూ వార్నింగ్ కూడా ఇచ్చారు. తనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించాల్సిన బాధ్యత పార్టీపై కూడా ఉందంటూ ఆవేదనను వ్యక్తపరిచేలా మాట్లాడారు. అయితే కవిత?. పార్టీలోని ఒక్కరిద్దరూ నేతలను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని పార్టీ అధినేత కేసీఆర్ దృష్టికి కూడా తీసుకెళ్లారని తెలుస్తోంది..!ఎమ్మెల్సీ కవిత తీరు చూస్తుంటే పార్టీలోని పరిస్థితులపై ఆమె తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారనే విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవలే ఆమె చేస్తున్న వ్యాఖ్యలతో పాటు తాజాగా లేఖ లీక్ వంటి అంశాలు ఇందుకు బలం చేకూరుస్తున్నాయని చెప్పొచ్చు. పార్టీ నుంచి తనని సైడ్ చేస్తున్నారనే భావన ఆమెలో బలంగా ఉన్నట్లు కనిపిస్తోంది. పార్టీలో తన ప్రియారిటీని తగ్గించే పరిణామాలు కనిపిస్తున్నాయనే భావనలో కూడా కవిత ఉన్నట్లు తెలుస్తోంది?! ఏది ఎలా ఉన్నా తమ నాయకుడు కేసీఆరే అని? ఆయన నాయకత్వమే తెలంగాణకు మేలు జరుగుతుందనే విషయం స్పష్టం చేయటంతో?ఆమెకు మరో ఆలోచన లేదనే విషయం కూడా చెప్పకనే చెప్పేసింది?!

# పాపం.. జీవనరెడ్డికి కష్టాలు

**కరీంనగర్ :** కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉన్న జీవన్ రెడ్డికి కష్టాలు ఇప్పట్లో తొలిగేటట్లు కనిపించడం లేదు. జీవన్ రెడ్డికి పదవులు దక్కే అవకాశాలు కనిపించడం లేదు. అలాగని ఆయన పార్టీలో కామ్ గా కూర్చుని ఉండే అవకాశాలు కూడా అంతే కనిపించడం లేదు. జగిత్యాల కాంగ్రెస్ పార్టీకే ఇది పరిమితమయిందనుకుంటే పొరపాటు. అసలు సీనియర్ నేతలకు కాంగ్రెస్ లో పదవులు దక్కుతాయా? అన్న అనుమానం జీవన్ రెడ్డిని చూసిన వారికి ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. సుదీర్ఘకాలంగా, పార్టీ అధికారంలో లేనప్పుడు కూడా కాంగ్రెస్ జెండాను వదలకుండా పోరాడిన ఈ నేతను ఇలా చులకన చేసిచూడటమేంటన్న కామెంట్స్ సోషల్ మీడియాలో బాగా కనిపిస్తున్నాయి... సీనియర్ నేత జీవన్ రెడ్డి గతంలో తన ప్రధాన అనుచరుడు గంగారెడ్డి హత్యకు గురి కావడంతో మీకో దండం.. మీ పార్టీకో దండం అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఆయన ఎంత ఫ్రస్టేషన్ కు లోనవుతున్నారో అర్థమవుతం?ది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తాను ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నానని, అయినా పార్టీ కోసం భరిస్తూ వస్తున్నానని జీవన్ రెడ్డి తెలిపారు. జీవన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు. కొన్ని దశాబ్దాలుగా ఆయన కాంగ్రెస్ లో కీలక నేతగా కొనసాగుతున్నారు. దాదాపు నలభై ఏళ్ల నుంచి ఆయన రాజకీయాల్లో ఉన్నారు. తొలుత టీడీపీ నుంచి ఆయన రాజకీయ ప్రస్థానం ప్రారంభమయినా తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి ఆయన కొనసాగుతున్నారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన సంజీవ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్న నాటి నుంచి జీవన్ రెడ్డి లో అసహనం పెరిగింది. పార్టీ తనకు అన్యాయం చేస్తుందన్న భావనకు వచ్చినట్లే కనపడుతుంది. నాడే రాజీనామాకు సిద్ధపడిన జీవన్ రెడ్డి హైకమాండ్ పెద్దలు సముదాయించారు. ఢిల్లీపెద్దలు ఫోన్ చేసి మరీ తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దంటూ నచ్చచెప్పారు. తనకు కేబినెట్ లో స్థానం లభిస్తుందని భావించినా పార్టీ హైకమాండ్ కానీ, ఇక్కడ నేతలు కానీ పట్టించుకోక పోవడం జీవన్ రెడ్డిని మనస్తాపానికి గురి చేసినట్లయింది. పార్టీలో పెద్దగా యాక్టివ్ గా కనిపించడం లేదు. అదే సమయంలో జగిత్యాలలోనే ఉంటూ అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమయినట్లే కనపడుతుంది.. బీఆర్ఎస్ లోకి జీవన్ రెడ్డి వెళతారని గతంలో ప్రచారం జరిగినప్పటికీ అందులో నిజం లేదని చెబుతున్నారు. కాంగ్రెస్ లోనే ఉంటూ తేల్చుకోవడానికి జీవన్ రెడ్డి సిద్ధమయ్యారని కనిపిస్తుంది. ఇటీవల జగిత్యాల పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసులురెడ్డి జీవన్ రెడ్డి కొన్ని వినతి పత్రాలు ఇచ్చారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. వాటిని తీసుకున్న పొంగులేటి జీవన్ రెడ్డిని ఆలింగనం చేసుకునేందుకు ప్రయత్నించగా జీవన్ రెడ్డి సున్నితంగా తప్పుకున్నారు. "ఇది మీ ప్రభుత్వం అని, మీరు పాలించుకోండి" అంటూ జీవన్ రెడ్డి అక్కడి నుంచి కామ్ గా వెళ్లిపోయారు. ఇది కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశమైంది

## 'బీఆర్ఎస్ మూడు ముక్కలు కాబోతుంది'

-మొదటిపేజీ తరువాయి

డైవర్ట్ చేసేందుకే తమపై ఆరోపణలు చేశారన్న మహేష్ గౌడ్.. పది సంవత్సరాల బీఆర్ఎస్ తప్పిదాలను కవిత ఎత్తి చూపిందన్నారు. బీఆర్ఎస్ తప్పిదాలన్ని ప్రజలకు అర్థమవుతున్నాయి. కాళేశ్వరం అవినీతిలో కేసీఆర్‌కు నోటీసులతో.. కేటీఆర్ భయపడుతున్నాడు. బీఆర్ఎస్‌కు, బీజేపీకి స్పష్టమైన అవగాహన ఉన్నట్లు కవిత వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి. బీఆర్ఎస్ మూడు ముక్కలు కాబోతుంది కవిత, కేటీఆర్ మధ్య పోటీ తీవ్రం కావడంతో అదను కోసం హరీష్ రావు ఎదురుచూస్తున్నారు. దిక్కుతోచని స్థితిలో కేసీఆర్ ఫామ్ హౌస్‌కి పరిమితమయ్యారు" అంటూ మహేష్ గౌడ్ విమర్శలు గుప్పించారు. "కేసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలు ఎవరో ప్రజలకు తెలియాలి. పదేళ్ల అవినీతిలో పంపకాల్లో వచ్చిన తేడాతోనే.. కవిత జెండా ఎగరవేసినట్లు అర్థమవుతుంది. భవిష్యత్తు తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో బీఆర్ఎస్ ఉండదు" అంటూ మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు.

## నారావారి ఇంటి గృహప్రవేశ ఆహ్వానం!!



**శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 24:**
కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురం మండలం కడపల్లి పంచాయతీ శివపురం గ్రామం వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నూతనంగా నిర్మించిన నివాసం కు నేడు ఉదయం పది గంటలకు గృహప్రవేశ కార్యక్రమం జరుపనున్నారు. ఇందుకు కావలసిన ఏర్పాట్లను ప్రభుత్వ వి విప్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పీ.ఎస్.మునిరత్నం, స్టేట్ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బి.ఆర్ సురేష్ ,మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు మరియు స్థానిక తెలుగుదేశం నేతలు పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గం లోని నాలుగు మండలాలు ప్రజలు పెద్ద ఎత్తున గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని విందు స్వీకరించవలసిందిగా చంద్రబాబు నాయుడు కుటుంబం తరపున ఆహ్వానం పలుకుతున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో పాటు సతీమణి నారా భువనేశ్వరి, తనయుడు రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్, కోడలు నారా బ్రాహ్మణి తదితరులు పాల్గొననున్నారు.

## సిస్టర్ స్ట్రోక్‌తోనే కేటీఆర్ అలా మాట్లాడారు: మంత్రి సీతక్క




**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తాజాగా చేసిన వ్యాఖ్యలపై మంత్రి సీతక్క స్పందించారు. గోబెల్స్ ప్రచారంలో కేటీఆర్ ను మించిన వారే లేరని కౌంటర్ ఇచ్చారామె. శనివారం మం?త్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ.. "కవిత చెప్పిన దెయ్యం కేటీఆరే. సిస్టర్ స్ట్రోక్(%ాఅర్‌వతీ క్ఞతీశీనివ%)తో కేటీఆర్ చిన్న మెదడు చిట్లింది. కాళేశ్వరంలో కమీషన్లు తిన్నప్పుడు లేని భయం.. కమిషన్ ముందు హాజరయ్యేటప్పుడు ఎందుకు?. అబద్ధాల పునాదులపై బీఆర్ఎస్ నడుస్తోంది. రాహుల్ గాంధీ(%=ఖుష్ట్రబశ్రీ +ఖఅస్త్రఱ%) గురించి మాట్లాడే స్థాయి కేటీఆర్‌కు లేదు" అని అన్నారామె.

**అటవీ అధికారులు ప్రజలకు సహకరించాలి**

అటవీ శాఖ కఠిన నిబంధనల వల్ల ఉమ్మడి అదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో అటవీ సమీప గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి సీతక్క అన్నారు. "ప్రజల తరఫున వారి సమస్యలను ఎమ్మెల్యేలు మా దృష్టికి తీసుకొస్తున్నారు. అందుకే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాలు చూపించాలనే ఉద్దేశంతో అటవీ శాఖ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, రోడ్లు భవనాల శాఖ, ఐటీడీఏ శాఖలతో ఈరోజు సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశాం. ఈ భేటీలో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను విస్తృతంగా చర్చించి ఓ మార్గం చూపిస్తాం. అటవీ ప్రాంతాల్లోనీ ప్రజల అభివృద్ధికి అటవీశాఖ అధికారులు మానవీయ కోణంలో సహకరించాలి. కనీస సౌకర్యాలు కల్పించాలి" అని అన్నారామె.

## 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ప్రణాళికలు..

-మొదటిపేజీ తరువాయి



చంద్రబాబు ప్రజంటేషన్‌కు సమావేశంలో పెద్ద ఎత్తున ప్రశంసలు దక్కాయి. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తన ప్రజంటేషన్‌లో చంద్రబాబు వివరించారు. 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ఏపీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్టు వెల్లడించారు. వికసిత్ భారత్ కల సాకారంతో స్వర్ణాంధ్రను సాధించేలా అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న వనరులను తాము ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నామనే విషయాన్ని తన ప్రజంటేషన్‌లో వివరించారు. అంత ర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విశాఖను తీర్చిదిద్దనున్నట్లు సీఎం వెల్లడించారు. విశాఖకు గ్లోబల్ హంగులు అద్దేలా నాలుగు జోన్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొం దిస్తున్నట్టు వివరించారు. విశాఖ మోడల్‌ను అమరావతి, తిరుపతి, కర్నూలుకు విస్తరించేలా కేంద్రం సహకరించాలని కోరారు. డిజిటల్ గవర్నెన్స్‌లో భాగంగా గూగుల్ వంటి టెక్నాలజీలను వినియోగిస్తున్నట్టు చంద్రబాబు చెప్పారు. ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్‌బుక్ విధానాన్ని ప్రవేశపెట్టబోతున్నట్టు స్పష్టం చేశారు..

తమిళనాడు వైపు నుంచి కుప్పం మండల పరిధిలో

## కునుకు లేకుండా చేస్తున్న జంట ఏనుగులు



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 24:**
కుప్పం మండల పరిధిలోని రెండు రోజుల నుండి కంటిమీద కునుకు లేకుండా ఫారెస్ట్ అధికారులకు పంట పొలాల వైపు వెళ్లకుండా వాటిని మరల అడవి ప్రాంతాలకు తరలించే విధంగా పదిమంది.టీం తో రెండు రోజులుగా గాలింపు చర్యలు చేపడుతూ అవి ఎక్కడ దొరికితే వాటితో పాటు ప్రజలకు అటు రైతులకు ఎలాంటి హాని జరగకుండా ముందస్తు చర్యగా అధికారులు వాటి వెనకాల నిన్న రాత్రి నడుమూరు, సమీపంలో నుంచి గోపనపల్లి కాకి మడుగు దగ్గర పొదల్లో గుట్టల్లో చేరుకొని కనీసం నాలుగు గంటలు శ్రమించిన మరల అడవి ప్రాంతానికి చేరుకున్నాయి. ఎన్ కొత్తపల్లి గరిగించినపల్లి గ్రామాల పొలాల వైపుగా అడవి ప్రాంతానికి చేరుకున్నాయి శనివారం రోజు నాయనూరు సమీపంలో మరల వాటిని దారి మళ్ళీ ఇచ్చేందుకు సిద్ధమైన ఫారెస్ట్ అధికార సిబ్బంది. ప్రయత్నిస్తున్నారు.

## నారా భువనేశ్వరిని కలసిన గోపీనాథ్



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 24:**
కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలంలోని శివపురం వద్ద నూతనంగా నిర్మించిన, ఇంటి వద్దకు శనివారం నారా భువనేశ్వరి చేరుకున్నారు. ఆమెకు తెలుగుదేశంపార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆమె ఇంటిలోని ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, గోపీనాథ్, టీడీపీ నేతలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.




ఉచిత వేసవిబడి విద్యార్థులు సమతుల్యతాహారం తీసుకొని

# మానసికంగా - శారీరకంగా - ఆరోగ్యంగా ఎదగాలి

## ఐసిడియస్ సిడిపిఓ శాంతి

**హిందూపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 24:**
శ్రీసత్యసాయిజిల్లా హిందూపురం పట్టణం త్యాగరాజ నగర్‌లో గల మార్గదర్శి విద్యా నికేతన్ పాఠశాలలో 27 వ సం.రం ఉచిత వేసవి బడి విద్యార్థులకు శనివారంఉచిత వేసవిబడి నిర్వాహకులు కె. సాయికళ కె.మాళప్ప దంపతుల ఆద్వర్యంలో ఆర్ టి సి కాలనీలో వున్న శ్రీవేంకటేశ్వర మిల్క్ డైరీ యాజమాన్యం కె.అరుణ,సివి నాగరాజు సౌజన్యంతో ఏర్పాటు చేసిన వేసవి బడి అవగాహణ కిషోర్ బాలికల వికాసం సమావేశానికి ముఖ్య అతిథిగా మహిళా భివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ శాంతి హాజరై ప్రసంగించారు. ఆమెతో పాటు సూపర్వైజర్లు జయమ్మ,అనిత,సరస్వతి, మహిళాపోలీసులు విజయభారతి, అనీలా హాజరయ్యారు.ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ 27 సం.రాలుగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఉచిత వేసవి బడి నిర్వహించడం హర్షించదగ్గ విషయంఅన్నారు. వేసవిబడి విద్యార్థులు సమతుల్యతాహారం తీసుకొని మానసికం గా - శారీరకంగా - ఆరోగ్యంగా ఎదగాల న్నారు. బాల్య వివాహాలు, మహిళలపై అఘాయిత్యాలు,నేరాలను అరికట్టే దిశ గా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. మహిళలూ,చిన్నారులపై లైంగికదాడులు, నేరాలు, అఘాయిత్యాలు సంబంధిత కేసుల నమోదు శాతాన్ని '0' స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు సమన్వ యంతో పని చేయాలని ఐసీడీఎస్ సిడిపి ఓ శాంతి అన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ విలువలను పెంపొందించేలా అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. టీనేజ్ బాలికలపై వారి చుట్టూ ఉన్న వారి ప్రభావం అధికంగా ఉంటుందని ఈ వయస్సు బాలికలకు శారీరక, మానసిక స్థితిపై ఖచ్చితంగా అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసంక్షేత్ర స్థాయిలో మనకుచేరువలో ఉన్నమహిళా పోలీసు, ఐసీడీఎస్ శాఖకు సంబంధించిన కౌన్సిలర్లు మీ మీ ప్రాంతాలలో కిశోరి బాలికలతో ఒకగ్రూపు తయా రుచేసి వారి తల్లిదండ్రుల సమక్షంలో వాట్సాప్ గ్రూపు లను క్రియేట్ చేయాలని సూచించారు. బాలికలతో స్నేహ పూర్వ కంగా ఉంటూనే వారి శారీరక, మానసిక స్థితిగతులపై ప్రత్యేక అవగాహన కల్పించాలన్నారు. తదనంతరం హిందూపురం విడి రోడ్డులో వున్న శ్రీ రాఘవేంద్ర టిఫెన్ కార్నర్ యాజ మాన్యం ప్రతిమ - ప్రశాంత్ దంపతులు విద్యార్థులకు అన్నదానంచేశారు.అదే విధంగా పెద్ద బి న్యూ మొబైల్ షాపు ముందర అరటిపండ్లు వ్యాపారంచేస్తున్న చిన్నారి మనిహ కౌసర్ తండ్రి మహతాబ్ అరటి పండ్లు,సిడిపిఓ శాంతిమిఠాయిలు, పౌచ్‌లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్ర మంలో కె.మాళప్ప, కె.సాయికళ, అంగ న్వాడీ కార్యకర్త తసీన, ఉపాధ్యాయులు బి.యస్.కుమారి, మమత, శిరి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# భారత్‌లో ఐఫోన్‌లు తయారు చేస్తే..

భారత్‌లో ఐఫోన్‌ల తయారీ ప్రయత్నాలపై ట్రంప్ మరో సారి వార్నింగ్ ఇచ్చారు. అమెరికాలో తప్ప ఎక్కడ ఐఫోన్‌లు తయారు చేసినా 25 శాతం సుంకం తప్పక విధిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు."అమెరికన్లు కొనే ఐఫోన్‌లను అమెరికాలోనే తయారు చేయాలి. ఈ విషయాన్ని నేను టిమ్‌కుక్‌తో గతంలోనే చెప్పా. ఇండియానే కాదు.. ప్రపంచంలో ఎక్కడా వీటిని తయారు చేయకూడదు. ఇది కుదరకపోతే యాపిల్ సంస్థ కనీసం 25 సుంకాన్ని అమెరికా ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. ధన్యవాదాలు" అని సూటిగా చెప్పేశారు. ఈ పోస్టు తరువాత యాపిల్ షేర్లు భారీ కుదుపునకు లోనయ్యాయి. ప్రీమార్కెట్ ట్రేడింగ్‌లో షేర్ల ధర 2.5 శాతం మేర తగ్గింది. యూఎస్ స్టాక్ ఫ్యూచర్స్ కూడా నష్టాల బాట పట్టాయి. ప్రత్యేకంగా ఓ కంపెనీని టార్గెట్ చేస్తూ సుంకాలు విధించే అధికారం అమెరికా అధ్యక్షుడికి ఉందా అన్న అంశంలో మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక ట్రంప్ వ్యాఖ్యలపై యాపిల్ ఇంకా స్పందించాల్సి ఉంటుంది. చైనాపై ట్రంప్ భారీ సుంకాలు విధించాక యాపిల్ తన ఐఫోన్ తయారీ కార్యకలాపాలను భారత్‌లో చేపట్టేందుకు నిర్ణయించిన విషయం తెలిసిందే. జూన్‌లో అమెరికాకు చేరే ఐఫోన్‌లు దాదాపుగా భారత్‌లోనే తయారవుతాయని అంతర్జాతీయ మీడియా చెబుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. వివిధ రంగాలకు చెందిన తయారీ కార్యకలాపాలను అమెరికాలోనే చేపట్టాలని ట్రంప్ పట్టుబడు తున్నారు. ఈ క్రమంలోనే సుంకాల కొరడా ఝుళిపిస్తున్నారు. ఇదిలా ఉంటే.. అమెరికాలో తయారు చేసే ఐఫోన్‌ల ధరలు భారీగా ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుత ధరకు



మూడు రెట్ల మేర ఐఫోన్ ధర పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో యాపిల్ సంస్థ నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. భారత్‌లో ఇప్పటికే ఫాక్స్‌కాన్ తన తయారీ కార్యకలాపాలను విస్తరించేందుకు ప్రయత్నిస్తోంది. 1.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు సిద్ధమైంది. ప్రస్తుతం ఐఫోన్‌లను తమిళనాడు, కర్ణాటక, తెలంగాణలోని యూనిట్‌లలో అసెంబుల్ చేస్తున్నారు.

# టీమ్‌ఇండియా టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్

## స్పోర్ట్స్

ముంబయి: భారత టెస్టు క్రికెట్‌లో కొత్త శకం ప్రారంభమైంది. సుదీర్ఘ ఫార్మాట్‌లో రోహిత్ శర్మ వారసుడిగా యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్‌ను బీసీసీఐ ఎంపిక చేసింది. అందరూ భావించినట్లుగానే టెస్టు జట్టు కెప్టెన్సీ పగ్గాలను గిల్‌కు అప్పగించింది. ఈ మేరకు వచ్చే నెలలో ఇంగ్లాండ్ పర్యటనకు టీమ్‌ఇండియా జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. సారథిగా శుభ్‌మన్ గిల్, వైస్ కెప్టెన్‌గా రిషభ్ పంత్‌ను తీసుకుంది. మొత్తం 18 మంది ఆటగాళ్లతో జట్టును ప్రకటించింది. జూన్ 20 నుంచి ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ జరగనుంది.

**టీమ్ ఇండియా జట్టు ఇదే..**
శుభ్‌మన్ గిల్ (కెప్టెన్). రిషభ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీశ్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, ఆకాశ్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, కుల్‌దీప్ యాదవ్.

**కోహ్లీ స్థానంలో ఆ ఇద్దరిలో ఒకరు..**
సాయి సుదర్శన్, అర్ష్‌దీప్ సింగ్ ఈ సిరీస్‌తోనే టెస్టుల్లో ఎంట్రీ ఇవ్వనున్నారు. ఇక, కరుణ్ నాయర్ 8 ఏళ్ల తర్వాత సుదీర్ఘ ఫార్మాట్‌లో అడుగుపెడుతున్నాడు. చివరిసారిగా అతడు




2017 మార్చిలో టెస్టు మ్యాచ్ ఆడాడు. టెస్టు ఫార్మాట్‌కు కోహ్లీ రిటైర్మెంట్ ఇవ్వడంతో నంబరు 3లో ఎవరు వస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఆ స్థానంలో సాయి సుదర్శన్ లేదా కరుణ్ నాయర్‌ను తీసుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి. గాయంతో బాధపడుతున్న షమీతో పాటు శ్రేయస్ అయ్యర్, సర్ఫరాజ్ ఖాన్‌కు జట్టులో చోటు దక్కలేదు.

# కెప్టెన్ అవుతాడన్నారు.. కట్ చేస్తే! ఇప్పుడు టీమ్‌లోనే నో ఛాన్స్

ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కు 18 సభ్యులతో కూడిన భారత జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. కొత్త టెస్టు కెప్టెన్‌గా శుబ్‌మన్ గిల్‌ను ఎంపిక చేసిన బీసీసీఐ సెలక్షన్ కమిటీ.. కరుణ్ నాయర్, కుల్దీప్ యాదవ్, శార్దూల్ ఠాకూర్‌లను తిరిగి పిలుపునిచ్చింది. అయితే ఛీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ అండ్ కో ఎంపిక చేసిన ఈ జట్టుపై భిన్నభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను పక్కన పెట్టడాన్ని చాలా మంది తప్పుబడుతున్నారు. ఇటీవల కాలంలో అయ్యర్ దేశవాళీ క్రికెట్‌తో పాటు అంతర్జాతీయ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. భారత్ ఛాంపియన్స్ ట్రోఫీని సొంతం చేసుకోవడంలోనూ శ్రేయస్‌ది కీలక పాత్ర. అదేవిధంగా 2024-25 రంజీ ట్రోఫీ సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ కేవలం ఏడు ఇన్నింగ్స్‌లలో 68.57 సగటుతో 480 పరుగులు చేశాడు. అయ్యర్ ఫార్మాట్‌తో సంబంధం లేకుండా దుమ్ము లేపుతున్నాడు. ఐపీఎల్-2025లో కెప్టెన్‌గా, ఆటగాడిగా ఈ ముంబై బ్యాటర్ అదరగొడుతున్నాడు. అయితే గతేడాది మాత్రం అయ్యర్ టెస్టుల్లో చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేకపోయాడు.

శ్రేయస్ గత 12 ఇన్నింగ్స్‌లలో 17 సగటుతో 187 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అందుకే సెలెక్టర్లు అతడిని పక్కన పెట్టి ఫామ్‌లో ఉన్న కరుణ్ నాయర్‌ను తిరిగి జట్టులోకి తీసుకున్నారు. ఏదేమైనా ప్రస్తుత ఫామ్‌ను పరిగణలోకి తీసుకుని అయ్యర్‌ను ఇంగ్లండ్ పర్యటనకు ఎంపిక చేసి ఉంటే బాగుండేంది అని పలువురు మాజీలు అభిప్రాయపడుతున్నారు. అయ్యర్ జట్టులో ఉంటే మిడిలార్డర్ పటిష్టంగా ఉంటుందని మరి కొందరు సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెడుతున్నారు. శ్రేయస్ అయ్యర్ అభిమానులైతే



ఒకడుగు ముందుకు వేసి సెలక్టర్లపై విమర్శల వర్షం కురిపిస్తున్నారు. కెప్టెన్ కావాల్సిన ఆటగాడికి పూర్తిగా జట్టులోనే ఛాన్స్ ఇవ్వరా అంటూ మండిపడుతున్నారు. శ్రేయస్ అయ్యర్ ఇప్పటివరకు 14 టెస్టులు ఆడి 36.86 సగటుతో 811 పరుగులు చేశాడు. అతడి ఇన్నింగ్స్‌లలో 5 హాఫ్ సెంచరీలతో పాటు ఒక సెంచరీ ఉంది.

ఇంగ్లండ్ టూర్‌కు భారత జట్టు: శుబ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాశ్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్

పోతూ పోతూ పంజాబ్‌కు షాక్..

## విజయంతో సీజన్‌ను ముగించిన ఢిల్లీ



జైపుర్: ఐపీఎల్ 2025ని ఢిల్లీ క్యాపిటల్స్ విజయంతో ముగించింది. ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు దూరమైన ఢిల్లీ.. అగ్రస్థానంపై కన్నేసిన పంజాబ్ కింగ్స్ కు షాకిచ్చింది. జైపుర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో పంజాబ్‌పై ఢిల్లీ ఆరు వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 206 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఢిల్లీ 4 వికెట్లు కోల్పోయి 3 బంతులు మిగిలుండగా ఛేదించింది. సమీర్ రిజ్వీ (58లిబీ 25 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లు) మెరుపు అర్ధ శతకం బాదాడు. కరుణ్ నాయర్ (44బీ 27 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడాడు. ఓపెనర్లు కేఎల్ రాహుల్ (35బీ 21 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్), ఫాఫ్ డుప్లెసిస్ (23బీ 15 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) శుభారంభం అందించగా.. సెధిఖుల్లా అటల్ (22బీ 16 బంతుల్లో 2 సిక్స్‌లు) ఫర్వాలేదనిపించాడు. పంజాబ్ బౌలర్లలో హర్‌ప్రీత్ బ్రార్ 2, మార్కో యాన్సెన్, ప్రవీణ్ దూబె ఒక్కో వికెట్ తీశారు. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ భారీ స్కోరు చేసింది. ప్రియాంశ్ ఆర్య (6) నిరాశపర్చినా.. జోష్ ఇంగ్లిస్ (32బీ 12 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (28బీ 18 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (53బీ 34 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ శతకం బాదగా.. చివర్లో స్టొయినిస్ (44లిబీ 16 బంతుల్లో3 ఫోర్లు, 4 సిక్స్‌లు) మెరుపులు మెరిపించాడు. నేహల్ వధేరా (16), శశాంక్ సింగ్ (11) పరుగులు చేశారు. ఢిల్లీ బౌలర్లలో ముస్తాఫిజుర్ 3, కుల్‌దీప్ యాదవ్ 2, విప్రాజ్ నిగమ్ 2, ముకేశ్ కుమార్ ఒక వికెట్ పడగొట్టారు.